W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

12-7-2025





## కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా
# ఇండ్ల కేటాయింపు

పారదర్శకంగా లబ్ధిదారులకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ పద్ధతిలో డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయింపు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం యాతాలకుంట, రేజర్ల, పినపాకలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పెరుగుతున్న గోదావరి

మహారాష్ట్రతో పాటు ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున వరదనీరు గోదావరిలో కలుస్తుండటంతో భద్రాద్రి వద్ద గోదావరి పెరుగుతుంది. శుక్రవారం ఉదయం 6 గంటలకు 33.30 అడుగులు ఉన్న గోదావరి, రాత్రి 9 గంటలకు 38.20 అడుగులకు పెరిగి ప్రవహిస్తుంది. భద్రాద్రి పుణ్యక్షేత్రంలో భక్తులు పవిత్ర స్నానం ఆచరించే స్నానగట్టాలు గోదావరి నీటిలో మునిగిపో యాయి.




## జీజీహెచ్ కొత్త సూపరింటెండెంట్‌గా
# డాక్టర్ మెతుకు నరేందర్

ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)కి నూతన సూపరింటెండెంట్‌గా డాక్టర్ మెతుకు నరేందర్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం ఆసుపత్రిలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో మునుపటి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం చేపట్టిన స్థాన బదిలీలలో భాగంగా, వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పల్మోనాలజీ విభాగం ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ నరేందర్‌కు పదోన్నతితో ఖమ్మం జీజీహెచ్ సూపరింటెండెంట్ పదవిని అప్పగించారు.

# బీసీలకు 42% రిజర్వేషన్‌పై హర్షాతిరేకాలు

## సంబురాల్లో ఖమ్మం కాంగ్రెస్

- జిల్లావ్యాప్తంగా సంబరాలు.. ఆనందోత్సాహాలు
- ఖమ్మం వేడుకల్లో ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి



ఖమ్మం, మహా

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చిన నేపథ్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ ప్రాంగణం ఉత్సాహవంతంగా మారింది. ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం ఆధ్వర్యంలో స్వీట్లు పంచి, పూలతో అలంకరించి, నాయకుల జోష్‌తో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ శాశ్వత సభ్యుడు, మాజీ శాసనసభ్యుడు శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నాయకత్వంతో నేతలు మాట్లాడుతూ "దేశ చరిత్రలో ఇది ఒక కీలకమైన మలుపు. బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం బీసీ సంక్షేమం పట్ల ఎంత నిబద్ధత కలిగి ఉందో ఇది సాక్ష్యంగా నిలుస్తోంది. మీసేవ పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూనే ఉంది," అన్నారు.

FOLLOW: @ANNTELUGU
12-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# రేణుకా చౌదరికి ఊరట



## 2014 మోసం కేసు నుండి కోర్టు విముక్తి

**ఖమ్మం,మహా:** దేశ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి గారికి న్యాయస్థానం నుండి ఎంతో మేలు చేసిన తీర్పు వెలువడింది. దాదాపు పదేళ్లుగా కొనసాగుతున్న మోసం కేసు వ్యవహారంలో శుక్రవారం ఖమ్మం జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం ఆమెకు పూర్తిస్థాయిలో ఊరట కల్పించింది. ఈ కేసు వెనుకకున్న కథనం 2014 సంవత్సరానికి చెందింది. వైరా నియోజకవర్గానికి చెందిన భూక్య రాంచి సతీమణి కళావతి అనే మహిళ, రేణుకా చౌదరి తనను వైరా ఎమ్మెల్యే టికెట్ ఇప్పిస్తానని చెప్పి మోసం చేసిందని ఆరోపిస్తూ, న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆమె ప్రైవేట్ కంప్లైంట్ ద్వారా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయించారు. ఈ కేసు విచారణలో అనేకమంది సాక్షులను విచారించిన న్యాయస్థానం, అందులో ఏ సాక్ష్యాధారాలూ మోసం జరిగిందన్న ఆరోపణను ధృవీకరించలేదని తేల్చింది. దాంతో కేసు కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసులో రేణుకా చౌదరి తరఫున న్యాయ పోరాటాన్ని సుప్రీంకోర్టు న్యాయవాది ఎం. నిరంజన్ రెడ్డి, అలాగే రాష్ట్రానికి చెందిన మద్ది శ్రీనివాస్ రెడ్డి సమర్థంగా నడిపారు. వారి వాదనలతోనే ఈ కేసులో న్యాయ సాధన సాధ్యపడింది.

### కాంగ్రెస్ శ్రేణుల హర్షాతిరేకం

ఈ తీర్పుతో పాటు, రేణుకా చౌదరి ఖమ్మం జిల్లా కోర్టు నుండి బయటికొచ్చిన అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు, అనుచరులు ఆమెకు భారీ స్వాగతం ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి విజయోత్సవ ర్యాలీగా నడిచి వెళ్లారు. కాంగ్రెస్ నేతలు ఈ తీర్పును న్యాయమే గెలిచింది అని అభివర్ణించారు.

### రాజకీయ విమర్శలకు చెక్

ఈ కేసు ఆధారంగా గతంలో పలువురు రాజకీయ ప్రత్యర్థులు రేణుకా చౌదరిపై విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ తీర్పుతో ఆ విమర్శలకు న్యాయస్థానమే చెక్ వేసినట్లైంది. రేణుకా చౌదరి వ్యక్తిగతంగానూ, రాజకీయంగానూ ఈ తీర్పు ఒక ప్రక్షాళనగా మారింది.

# లబ్ధిదారుల ఇంటికే సీఎంఆర్ఎఫ్ చెక్కులు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర

**అశ్వారావుపేట/ములకలపల్లి, జూలై 11, మహా:** అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం పట్ల కట్టుబాటుతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి తన ప్రజాపాలనను నిరూపించుకుంది. ములకలపల్లి మండలంలోని తిమ్మంపేట గ్రామంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి నేరుగా చెక్కులు పంపిణీ చేయడమే ఇందుకు నిదర్శనం. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శేషమరం వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. గతంలో సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు చేసినా ఫలితం లేక నిరాశకు లోనైన లబ్ధిదారులు, ఈసారి కేవలం ఆరు నెలల్లోనే మంజూరు కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. స్వగ్రామంలోనే సీఎంఆర్ఎఫ్ చెక్కును అందుకోవడం జీవితంలో మరిచిపోలేని అనుభవమని లబ్ధిదారులు పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు, గ్రామ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు పుప్పాల సునీల్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం మీదుగా భరత్ గౌరవ్ స్పెషల్ టూరిస్ట్ ట్రైన్

**ఖమ్మం, మహా:** ఖమ్మం మీదుగా భరత్ గౌరవ్ స్పెషల్ టూరిస్ట్ ట్రైన్ ఏర్పాటు చేయనున్నట్లు ఐ.ఆర్.సి.టి.సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేష్ తెలిపారు. ఖమ్మం నగరంలో శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐ.ఆర్.సి.టి.సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేష్ మాట్లాడుతూ తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చిందని , తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 19వ తేదీ నుండి జూలై 26వ తేదీ వరకు ప్రత్యేక ప్యాకేజీని "భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్" ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు . యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు . ప్యాకేజీ వివరాలు : దివ్యదక్షిణయాత్ర జ్యోతిర్లింగంతో ( ఎస్ సి జెడ్ బి జి 45):( తిరువణ్ణామలై , రామేశ్వరం , మధురై , కన్యాకుమారి , త్రివేంద్రం , తిరుచ్చి , తంజావూరు ) ఈ యాత్ర జూలై 19 వ తేదీన ప్రారంభమై 26 వ తేదీ వరకు ఉంట్టుంది . దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14,100/- , 3 ఏసీ ధర 22300/- , 2 ఏసీ ధర 29200/- ఉంటుంది . ఈ యాత్ర సికింద్రాబాద్ , జనగాం , కాజీపేట , వరంగల్ , మహబూబాబాద్ , ఖమ్మం , మధిర , విజయవాడ , తెనాలి , ఒంగోలు , నెల్లూరు , గూడూరు , రేణిగుంట మీదుగా వెళ్తుంది . సౌకర్యాలు : రైలు , బస్సు , హొటల్ , అన్ని భోజనాలు ( ఉదయం అల్పాహారం , భోజనం మరియు రాత్రి భోజనం ) , వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు , ( అదనపు ఖర్చు లేదు ) , ప్రయాణ బీమా అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం . ప్రతి రైలు లో 639 మంది ప్రయాణికులు ఉంటారు . ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినేటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు . కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు . టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు ఈ క్రింది నెంబర్లను 9701360701 , 9281495845 , 9281495843 , 9281030749 సంప్రదించాలని కోరారు . మరిన్ని వివరణలకు www.irctctourism.com వెబ్సైట్ ని సంప్రధించాలని తెలిపారు . ఈ కార్యక్రమం లో ఐ.ఆర్.సి.టి.సి టూరిజం మానిటర్లు ఎం.శ్రీకాంత్ , కే.ప్రశాంత్ పాల్గొన్నారు .




## జీజీహెచ్ కొత్త సూపరింటెండెంట్‌గా

# డాక్టర్ మెతుకు నరేందర్

**ఖమ్మం, మహా:** ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)కి నూతన సూపరింటెండెంట్‌గా డాక్టర్ మెతుకు నరేందర్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం ఆసుపత్రిలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో మునుపటి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం చేపట్టిన స్థాన బదిలీలలో భాగంగా, వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పల్మోనాలజీ విభాగం ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ నరేందర్‌కు పదోన్నతితో ఖమ్మం జీజీహెచ్ సూపరింటెండెంట్ పదవిని అప్పగించారు.



## వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎంపీడీవో

**సత్తుపల్లి, జూలై 11: మహా:** వాతావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తూ సమస్త జీవకోటికి ప్రాణవాయువు అందిస్తున్న మొక్కల ప్రాముఖ్యతను స్థానికులకు వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కిష్టారం గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎం.పీ.డీ.వో సిహెచ్ నాగేశ్వరరావు తన సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిష్టారం గ్రామంలో సింగరేణి కాలుష్యం ఎక్కువ అని, దానిని నివారించి స్వచ్ఛమైన గాలి ప్రజలు ఆస్వాదించాలంటే తమ బాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.ఓ కృష్ణ, ఏ.పీ.వో బాబు, గ్రామ కార్యదర్శి ఎం.వి రమణ, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సమద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాసు, ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త లక్ష్మి పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
12-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఘనంగా బండి జన్మదిన వేడుకలు

## ఖమ్మంలో రక్తదానం, అన్నదానం | గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ



**ఖమ్మం, మహా:** కేంద్రమంత్రి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలో విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక బాధ్యతను ప్రతిబింబించేలా పార్టీ నేతలు పలు సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజల్లో మానవతా సందేశాన్ని విస్తరించారు. ఈ సందర్భంగా ఖమ్మం రక్షా హాస్పిటల్‌లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. మహిళా ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, వైద్య నిపుణులు గర్భిణీలకు ప్రొటీన్లు, విటమిన్‌లతో కూడిన ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం అదే హాస్పిటల్ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి యువతను రక్తదానానికి ప్రోత్సహించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేసి సేవా కార్యక్రమాన్ని మరింత ఉజ్వలంగా మార్చారు. అదేవిధంగా

ఖమ్మం నగరంలోని కాలువొడ్డు ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలకు ఉచితంగా భోజనం అందిస్తూ, పేదల పాలిట ఆదరణీయంగా నిలిచారు. అన్నదానం అనంతరం బండి సంజయ్ జన్మదిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తల మధ్య ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమాల్లో భాజపా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. “బండి సంజయ్ ప్రజల ఆత్మవిశ్వాసానికి చిహ్నం. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరవ్వాలనే ఆయన ఆశయాన్ని మనమంతా నెరవేర్చాలి,” అని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, సన్నీ, ఉదయ ప్రతాప్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు, కార్యకర్తలు, పలువురు జిల్లా, రాష్ట్ర నాయకులు ఈ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**ఖమ్మం క్రైమ్, మహా:** విద్యార్థులు ఆరోగ్యవంతంగా వుంటేనే ఉన్నత చదువులలో రాణించడానికి సాధ్యమవుతుందని కెపియం స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు. స్కూల్ చైర్ పర్సన్ చొరవ తీసుకుని పేద విద్యార్థులకు వైద్య సమస్యలు రాకుండా రోగాల బారిన పడకుండా పాఠశాలలో ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించాలనే సంకల్పంతో గురువారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యనిపుణులు డా. బి. స్వర్ణ కుమారి, డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్, డా.పరుచూరి వెంకటేశ్వర్రావు, డా. బి. సీతారాం, డాక్టర్ కె. శ్రీధర్ గౌడ్, డా. జి. భార్గవ్, డాక్టర్ ఎం. నాగేశ్వర్ రావు, డాక్టర్ సోహైల్,డాక్టర్ ఎన్. వేణు మాధవరావు గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యూరాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, కంటి, దంత, గుండెకు సంబంధమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం, కంటి సమస్యలు న్నట్లు గుర్తించిన విద్యార్థులందరికీ మరోసారి కంటి పరీక్షలు నిర్వహిస్తామని వైద్యులు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ కామరాజు , ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరమును ప్రారంభించిన: మట్టా దయానంద్



**సత్తుపల్లి, జూలై 11: మహా:** సత్తుపల్లి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన మున్సిపాలిటీ అభివృద్ధికి వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య చికిత్స అందజేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్యంలో ప్రధాన పాత్ర పోషిస్తూ నిత్యం అపరిశుభ్ర వాతావరణంలో తిరుగుతూ తమ ఆరోగ్యాన్ని లక్ష్యపెట్టకుండా విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను అభినందించారు. ప్రతి నెల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి మెరుగైన వైద్యం అందించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మునిసిపల్ వైస్ చైర్మన్ సుజలా రాణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, ప్రముఖ వైద్యులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పారిశుద్ధ్య కార్మికులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం అందించాలి



**కామేపల్లి జూలై 11మహా:** గ్రామాలలో గ్రామీణ వైద్యులు ప్రజలకు ప్రాథమిక వైద్యం మాత్రమే అందించాలని కామేపల్లి,ప్రభుత్వ వైద్యఅధికార్లు చందన. శిరీష లు అన్నారు మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో గ్రామీణ వైద్యులకు మందుల దుఖణాదారులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుల దుఖా ణదారులు లైసెన్స్ దారులు మాత్రమే విక్రయించాలని తెలిపారు, వైద్యుల కేవలం ప్రాథమిక వైద్యం అందించాలి అతిక్రమించి సూదులు వేయడం సెలైన్లు ఎక్కించడం వంటి కార్యక్రమాలు చేపడితే చట్టపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, సీజనల్ గా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండి ప్రజలకు ప్రాథమిక వైద్యం కొనసాగించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, హెచ్ ఇ ఓ రాధాకృష్ణ, ఆశ కార్యకర్తలు, గ్రామీణ వైద్యులు మండల అధ్యక్షులు బందెల నాగేశ్వరరావు, కార్యదర్శి లేతాకుల మహబూబ్ రెడ్డి, అమృత రావు, సుందర్ రావు, రమేష్ పాల్గొన్నారు

## నేడు విద్యుత్ కు అంతరాయం

**నేలకొండపల్లి, జూలై 11 మహా:** మండలం లో విద్యుత్ సరఫరా కు శనివారం అంతరాయం కలుగుతుందని నేలకొండపల్లి విద్యుత్ శాఖ ఏఈ కె.రామారావు పేర్కొన్నారు. శుక్రవారం తన చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... మండలం లోని కొత్తకొత్తూరు సబ్ స్టేషన్ లో మరమ్మతులు, మరియు చెట్ల కొమ్మలు తొలిగించేందుకు విద్యుత్ సరఫరా ను నిలిపివేయన్నట్లు తెలిపారు. నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, తిరుమలాపురం, పాత కొత్తూరు, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, అనంతనగర్, కోరట్లగూడెం గ్రామాలలో విద్యుత్ సరఫరా ను నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి, మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. కావునా వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.





## కలెక్టర్‌ను కలిసిన సూపరింటెండెంట్

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా డా. యం. సురేందర్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆసుపత్రి సేవల మెరుగుదల కోసం కృషి చేయాలని సూచించారు. డా. సురేందర్ గతంలో వివిధ స్థాయిల్లో వైద్య సేవలతో మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఖమ్మం జీజీహెచ్ లో సేవల బలోపేతం కోసం చర్యలు చేపడతామని తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన ఇంటెలిజెన్స్ అధికారులు



**ఖమ్మం, మహా:** ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి (ఉమ్మడి ఖమ్మం జిల్లా) రామోజీ రమేష్ శుక్రవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ డీఎస్పీ యు. వెంకన్న బాబు, డీఎస్పీ ఇంటెలిజెన్స్ భద్రాద్రి కొత్తగూడెం చలువాది శ్రీనివాసరావు, ఖమ్మం జోనల్ ఇన్స్పెక్టర్లు వై.వి. ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జెడ్ఎస్ఐ హరి సింగ్, ఏఎస్ఐ ఎం. శ్రీనివాసరావు, హెచ్‌సీ విజయ్ పాల్గొన్నారు.

# ఇల్లు కోసం ఆమె కన్నీళ్లు

## న్యాయం కోసం ఆమె నిశ్చల దీక్ష... శిరోమణి న్యాయం కోసం నిరసన

### అర్హత ఉన్నా మంజూరు కాని ఇల్లు.. శిరోమణి మౌనదీక్షలో ప్రభుత్వంపై ఆవేదన




**ఖమ్మం, మహా:** ఇల్లు అనే రెండక్షరాల స్వప్నం కోసం పేదలు పడే తపన అంతులేని గాథ. అందులోనూ దళితులూ, మహిళలూ, ఒంటరి జీవులూ పడే పాట్లు సునామిలో పడవ లాంటివి. ఖమ్మం జిల్లా మధిర తాలుకా కార్యాలయం ఎదుట శుక్రవారం ఓ పేద మహిళ దిగబడి మౌనంగా కూర్చొని, తన దుస్థితిని సాక్షిగా నిలిపింది. ఆమె పేరు ఎలిజాల శిరోమణి .. దెందుకూరు గ్రామానికి చెందిన ఓ దళిత, ఒంటరి మహిళ. తనకు ప్రభుత్వం హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతో ఆమె తాళం వేసిన గుండెతాళాలు, తాళచెక్కల ఇల్లు కోసం వేచి చూసిన కన్నీళ్లు ....అవి శుక్రవారం ప్రజాస్వామ్యం కు విజ్ఞప్తికీ మారాయి. తన వెంట కుటుంబ సభ్యులు ఉన్నా %-% వాళ్లు ఎవరూ పనికివచ్చేంత స్థితిలో లేరు. ఆదరించే భర్త లేరు. రక్షించే ఆస్తి లేదు. "ఇల్లు లేదంటే నిద్రే ఉండదు సార్... వానవానకో, ఎండఎండకో చిన్న గుడిసె చాలు. కానీ అది కూడా లేకపోతే... జీవితం పరాయిగా మారుతుంది" %-% ఈ మాటలు శిరోమణి పెదాలు కదిలినప్పుడల్లా పెల్లుబికిన బాధల వర్షం. "గ్రామంలో రెండు అంతస్తుల బిల్డింగ్ ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. పక్కింటి వారికి నాలుగు ఎకరాల పొలం ఉన్నా ఇల్లు ఇచ్చారు. కానీ మా ఇంటి గడిపు మాత్రమే గూడు. అందులోనే మూడురోజులు అన్నం, మూడురోజులు ఆకలితో." అధికార పార్టీకి చెందిన నాయకులు ఆమె దరఖాస్తును కావాలనే పక్కన పెట్టారని, రాజకీయ కక్షతో అనర్హుల పేర్లు పంపించారని ఆమె వాపోయింది. "ఒకే ఇంట్లో ముగ్గురికి ఇల్లు ఇచ్చారు. కొత్త రేషన్ కార్డు కూడా లేనివారికి ఇల్లు మంజూరు చేశారు. మరి నేనెందుకు అర్హురాలు కాను?" అని ఆమె ప్రశ్నించింది. ఇల్లు అంటే కేవలం గోడల సమాహారమేం కాదు. అది ఒక మనిషి సామాజిక గుర్తింపు. మహిళగా, దళితురాలిగా, ఓ తల్లి, ఓ బాధితురాలిగా శిరోమణికి ఇది తన ఆత్మగౌరవ పోరాటం. "పేదను పేదనిగా చూసే రాష్ట్రంలో జీవితం గౌరవం కోసం పోరాటం చేస్తే తప్పుదు. నా వేదన విన్నది గాలియే... కానీ నాకు స్పందించినది ఎవ్వరూ లేరు" అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

## అధికారుల ప్రతిస్పందన కావాలి

శిరోమణి సంఘటన రాష్ట్ర పథకాల అమలులో ఉన్న లోపాలను ఎత్తిచూపుతోంది. స్థానిక అధికారులు దరఖాస్తుల పరిశీలనలో జాగ్రత్త పాటించకపోవడం, రాజకీయ పీచుపోట్లు వల్ల అసలైన లబ్ధిదారులు పక్కనపడటం ఇవన్నీ ఈ సంఘటనలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. న్యాయం కోరుతున్న ఒక మహిళ గొంతు ప్రభుత్వం వినాలి. ఆమెకు ఇంటి రూపంలో గౌరవమిస్తున్నామా, కేవలం ఓటుతో పరిమితమవుతున్నామా అన్న ప్రశ్న ఇప్పటికైనా సమాధానం పొందాలి.... ఓ ఇంటికి సంబంధించినది కాదు. ఓ మహిళకి, ఆమె జీవిత స్వరూపానికి సంబంధించినది. గుడిసెకు గౌరవం లభించాలంటే, గుడిపల్లెల్లో న్యాయం రావాలంటే ప్రభుత్వ వ్యవస్థలే ముందడుగు వేయాలి. శిరోమణి దీక్ష నిస్సహాయతలోనూ నిలిచిన ధైర్యానికి ప్రతిరూపం. ఆ దీక్ష కేవలం చెట్ల నీడకే కాదు... మన సమాజం సదాచారానికి ఛాయలివ్వాలి.

## వాగ్దానం వాస్తవమైందా?

డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క ఇటీవలే ప్రకటన చేశారు "ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఇల్లు లేని పేదలకు ప్రాధాన్యతగా ఇండిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం" అని. కానీ శిరోమణి చెబుతోంది - "ఆ మాటలు మా గ్రామం వరకు రాలేదు. కేవలం హామీల్లోనే ఆగిపోయాయి." ఆమె దీక్ష వెనుక ఉంది నమ్మకంతో తడిసిన ఓ గుండె. "ప్రభుత్వం మాట మీదే జీవితం ఆశగా ఉందిది... కనీసం మా జోలికి చూసినా చాలు" అని చేతులు జోడించింది.

## కవలల జననంతో ప్రభుత్వ ఆసుపత్రిలో సందడి



**అశ్వారావుపేట, జూలై 11, మహా:** ప్రైవేట్ ఆసుపత్రులకు పోటీగా ప్రభుత్వ ఆసుపత్రులు కూడా నాణ్యమైన సేవలు అందించగలవని అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి మరోసారి నిరూపించింది. మండలంలోని వినాయకపురం గ్రామానికి చెందిన గృహిణి కోడె లక్ష్మికి (భర్త వీరాస్వామి) పురిటినొప్పులు రావడంతో ఆమెను కుటుంబ సభ్యులు అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్యులు పరిశీలించగా సాధారణ ప్రసవం సాధ్యపడకపోవడంతో తక్షణ శస్త్రచికిత్స చేపట్టారు. డాక్టర్ మౌనిక నేతృత్వంలో జరిగిన శస్త్రచికిత్స విజయవంతమై, లక్ష్మి ఒక కుమారుడు (2.5 కిలోలు), ఒక కుమార్తె (2.3 కిలోలు)కు జన్మనిచ్చింది. తల్లి, ఇద్దరు శిశువుల ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉందని వైద్య బృందం తెలిపింది. ఇది లక్ష్మికి మూడవ ప్రసవం కాగా, ప్రభుత్వ ఆసుపత్రి శస్త్రచికిత్స గదిలో తొలిసారిగా కవలలు జన్మించటం ప్రత్యేకతగా నిలిచింది.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



**వైరా, మహా:** వైరా మండలం ముసలిమడుగు గ్రామంలో 40 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ... "ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఓ ఇంటి కలను నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నాం. ఇది రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యతతో కూడిన పాలనకు నిదర్శనం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, బొర్రా రాజశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణ, స్వర్ణ నరేంద్ర, మంగీలాల్, పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, ఇతర నాయకులు గణేష్, మల్లు రామకృష్ణ, పెద్దప్రోలు లక్ష్మయ్య, పాలేటి నరసింహారావు, నర్వనేని అశోక్, బిడికె రత్నం, శ్రీరామనేని తిరుపతిరావు, గోసు రాధాకృష్ణ, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఉన్నవారికి పోలీసుల ఆదరణ



**వైరా, మహా:** సామాజిక బాధ్యతను గుర్తుచేసేలా ఖమ్మం జిల్లా వైరా పట్టణంలో పోలీసులు చూపిన మానవతా దృక్పథం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. మతిస్థిమితం కోల్పోయిన ఇద్దరు అనాథులను ఆదరించి, వారికి భోజనం పెట్టి, పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకున్న సంఘటన పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచింది. వైరా ప్రాంతంలో రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు రోడ్డుపై చిరిగిన బట్టలతో, అశుద్ధంగా, నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తులు కనిపించారు. వారు మతిస్థిమితిని కోల్పోయినట్లు భావించిన ఏసిపి రెహమాన్, ఎస్సై రామారావు వారికి సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.

## ఎరువులు అక్రమ మార్గంలో విక్రయిస్తే కఠిన చర్యలు

**సత్తుపల్లి, జూలై 11: మహా:** తొలకరి చినుకులు పడుతున్న వేళ రైతులు వ్యవసాయానికి సన్నాహాలు ప్రారంభించారు. ఇప్పుడు పంట పొలాల జవసత్వాలకు సహకరించే ఎరువుల ప్రాముఖ్యత అధికం. ఇటువంటి సమయంలో రైతులను ఆందోళనకు గురిచేసి కృత్రిమ కొరత సృష్టించి ఎరువులను అక్రమ మార్గంలో విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి వై.శ్రీనివాసరావు డీలర్లను హెచ్చరించారు. సత్తుపల్లి పట్టణంలో శుక్రవారం ఆయిల్ ఫామ్ రైతు సంఘం నాయకులు మల్లారెడ్డి పూర్ణచంద్రారెడ్డి ఆయిల్ ఫామ్ మొక్కల పంటకు తగిన ఎరువులు కొనుగోలు చేయడానికి ఎరువుల దుకాణాన్ని సంప్రదించగా దుకాణ డీలర్ ఎరువు కొరత ఉన్నదని తెలపడంతో ఆందోళన చెందిన రైతు మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేశారు. స్పందించిన వ్యవసాయ అధికారి హుటాహుటిన ఎరువు గోడౌన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎటువంటి ఎరువుల కొరత లేదని సుమారుగా యూరియా 170 టన్నులు, పొటాష్ (ఎం.ఓ.పి)130 టన్నులు, డి.ఏ.పి, ఇతర మిశ్రమ ఎరువులు 500 టన్నుల నిలువలు ఉన్నాయని తెలిపారు. రైతులకు ఎరువు కొరత ఉందని డీలర్లు తప్పుడు సమాచారం ఇస్తే కింది ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

మండల వ్యవసాయ అధికారి %- 8977748723

వ్యవసాయ విస్తరణ అధికారి %-9281036987

## వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలి



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 11 (మహా):** వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మండలంలోని పలు గ్రామాలను సందర్శించి వన మహోత్సవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా మైలవరం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అనంతరం అదే గ్రామంలో రైతు లక్ష్మీనరసు పొలంలో మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ మునగ మొక్కను నాటి ప్రారంభం చేశారు. తర్వాత మైలారం గ్రామంలోని జెడ్‌పిఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మునగ, వెలగా, ఉసిరి మొక్కలను నాటి విద్యార్థులలో పర్యావరణం పై మరియు ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్లాంటేషన్ మేనేజర్ రాజు, ఏపీవో, ఈసీ, టి ఏ, ఎఫ్ ఏ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**నేలకొండపల్లి, జులై 11 మహా:** కళ్యాణ లక్ష్మి పేదవారికి వరమని నేల కొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కో న్నారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో అనేక మందికి ముఖ్యమంత్రి కళ్యాణ లక్ష్మి చెక్కులు అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలి పించాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు నిర్మాణాలను శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణమూర్తి, సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, పృధ్వి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం



**నేలకొండపల్లి, జూలై 11 మహా :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకోని రావాలని నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు. జెర్రిపోతుల అంజలి శుక్రవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బిసి వర్గాల ఆత్మ గౌరవాన్ని, సామాజిక న్యాయం అందించే చారిత్రాత్మక నిర్ణయామన్నారు. ఎంతో కాలంగా బిసి లు ఎదురుచూస్తున్నా ప్రాతినిధ్యం ఇప్పుడు న్యాయబద్ధంగా సమకూ రుతుందన్నారు. పాలన వ్యవస్థలో బీసీలకు నైతికంగా రాజకీయంగా తగిన స్థానాన్ని కల్పించడంలో ఈ నిర్ణయం మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. బీసీ సామాజిక వర్గాలు రాష్ట్రంలో అధిక శాతం ఉన్నప్పటికీ స్థానిక సంస్థల్లో వారికి తగిన ప్రాతినిధ్యం ఇప్పటిదాకా లభించలేదన్నారు. ఈ దశలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల వేలాదిమంది బీసీ ప్రజాప్రతినిధులకు అవకాశం లభించనుందన్నారు. బీసీల అభ్యున్నతికి అనగారిన వర్గాల సామాజిక అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సరైన అవకాశాలు కల్పించేందుకు ఈ నిర్ణయం ఎంతో మేలు చేస్తుందన్నారు.బీసీలకు రిజర్వేషన్లు చట్టబద్ధం చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గానికి మరియు ఎమ్మెల్యే లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మొబైల్ హాస్పిటల్ అంబులెన్స్ సేవలు ప్రారంభం

**ఎస్పీ రోహిత్ రాజు.. కోటి రూపాయల వ్యయంతో అంబులెన్స్‌లు**

**పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ,జిల్లా కలెక్టర్ జితేష్**



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 11 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన పూసుగుప్పలో శుక్రవారం మొబైల్ హాస్పిటల్ మరియు అంబులెన్స్ సేవలను ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో పాటు, జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజులు పాల్గొన్నారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల ద్వారా విడుదలైన కోటి రూపాయల వ్యయంతో ఈ మొబైల్ హాస్పటల్ ను నిర్మించారు. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారథ్యంలో పోలీస్ శాఖ విశేష సేవలను అందిస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా అన్నారు. పూసుగుప్ప గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసర చికిత్స అవసరమైతే భద్రాచలం, కొత్తగూడెం పట్టణాలకి వెళ్లడానికి ఒకప్పుడు సరైన రహదారి కూడా లేదని,కానీ ఇప్పుడు ఇదే పూసుగుప్ప గ్రామానికి చర్ల నుండి అరగంట వ్యవధిలోనే చేరుకునే విధంగా రహదారిని మరియు ఇప్పుడు ఈ హాస్పిటల్ ని ప్రారంభించడంలో చర్ల పోలీసుల కృషి ఎంతగానో ఉందని అన్నారు. ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి సేవలను పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ, ప్రభుత్వం తరపున అందవలసిన సంక్షేమ పథకాలు కానీ,అభివృద్ధి కార్యక్రమాలు గానీ ఆదివాసీ ప్రజలకు అందజేయడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయమన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ ఏజెన్సీ ప్రాంతవాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడంలో స్థానిక పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. సరిహద్దు చత్తీస్గడ్ రాష్ట్ర గ్రామాలైన రాంపురం,భీమారం గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం అంబులెన్స్ వాహన సేవలను ప్రారంభించారు. ఇటీవల పూసుగుప్ప నుండి రాష్ట్ర సరిహద్దు వరకు నూతనంగా నిర్మితమైన బీటి రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ , చర్ల ఇన్స్పెక్టర్ రాజు వర్మ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ చెన్నూరి శ్రీనివాస్, ఇ శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మిబండ నారాయణ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం



**ఖమ్మం సిటీ, మహా:** పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుగా , జమ్మిబండ నారాయణ పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కారుణాకర్ హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు . ఆయన "ప్రకృతిని పరిరక్షించండి %–% భవిష్యత్తును నిర్మించండి" అనే సందేశాన్ని అందించారు . ఈ సందర్భంగా డీజీమ్ రమణ రెడ్డి , ఏ జి యం రామ్‌కీ , ఆర్ ఐ క్రాంతి , కోఆర్డినేటర్ లు ప్రవీణ్ , వినోద , నీలిమ , ప్రిన్సిపాల్ రేఖ , ఏ ఓ నరసింహ రావు , ఉపాధ్యాయులు , తల్లితండ్రులు పాల్గొన్నారు . పాఠశాల విద్యార్థులు "ప్రకృతిని పరిరక్షించు %–% జీవాన్ని సంరక్షించు" అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి సమాజంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు . విద్యార్థులు , సిబ్బంది పచ్చని భూమి కోసం కృషి చేస్తామని ప్రమాణం చేశారు .

# కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా ఇండ్ల కేటాయింపు

**ఖమ్మం, మహా:** పారదర్శకంగా లబ్దిదారులకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ పద్ధతిలో డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయింపు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం యాతాలకుంట, రేజర్ల, పినపాక లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రి ఆదేశాల ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు అలాట్ మెంట్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని అన్నారు. పైరవీలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు జరిగిందని అన్నారు. 67 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కంప్యూటర్ ర్యాండమైజేషన్ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించామని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పట్టాలను త్వరలో సత్తుపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో, మంత్రి చేతుల మీదుగా అందిస్తామని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని యాతాలకుంటలో 40, రేజర్లలో 20, పినపాకలో 7 మొత్తం 67 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గ్రామసభ ద్వారా ఎంపిక చేసిన లబ్దిదారులకు కంప్యూటర్ ర్యాండమైజేషన్ పద్ధతి ద్వారా ఇండ్లను కేటాయించామని అన్నారు. కంప్యూటర్ ర్యాండమైజేషన్ జాబితా గ్రామంలో ప్రదర్శిస్తామని, జిల్లా వెబ్ సైట్ లో కూడా పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా యాతలకుంట లబ్దిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కలగా ఉన్న సొంత ఇంటిని జిల్లా కలెక్టర్ వచ్చిన నెల రోజులలోనే సాకారం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేందర్ గౌడ్, మూడు గ్రామాల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అత్యవసర సమయంలో 100కు కాల్ చేయండి

**మహా భద్రాచలం:** ఎంతటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు భయపడకుండా... పోలీస్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్ పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన ఆయన. మాట్లాడుతూ, ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నది ఉధృతి పెరుగుతున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్త%శీ%గా ఉండాలని సూచించారు..అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు.వరదల నేపథ్యంలో పోలీసు శాఖ తరఫున ఐదు డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.



## బీసీలకు చారిత్రాత్మక 42% రిజర్వేషన్

**ఖమ్మం, మహా:** తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చిన నేపథ్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ ప్రాంగణం ఉత్సాహవంతంగా మారింది. ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం ఆధ్వర్యంలో స్వీట్లు పంచి, పూలతో అలంకరించి, నాయకుల జోష్‌తో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ శాశ్వత సభ్యుడు, మాజీ శాసనసభ్యుడు శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నాయకత్వంతో నేతలు మాట్లాడుతూ "దేశ చరిత్రలో ఇది ఒక కీలకమైన మలుపు. బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం బీసీ సంక్షేమం పట్ల ఎంత నిబద్ధత కలిగి ఉందో ఇది సాక్ష్యంగా నిలుస్తోంది. మీసేవ పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూనే ఉంది," అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకురాలు హారికా నాయుడు, ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, ఐఎన్‌టియూసీ అధ్యక్షుడు కొత్తా సీతారాములు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గౌస్, నగర ఓబీసీ సెల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, జిల్లా ఓబీసీ సెల్ నాయకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్లు రాపర్తి శరత్, అంజనీ కుమార్, బోయిన వేణు, తదితరులు పాల్గొన్నారు



## నానో యూరియా ప్రయోజనాలపై అవగాహన

**చింతకాని, మహా:** శుక్రవారం రోజు మధిర సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎస్. విజయ్ చంద్ర గారు చింతకాని మండలంలోని నాగులవంచ, మత్కేపల్లి గ్రామాల్లో పర్యటించారు. మత్కేపల్లిలో నానో యూరియా క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, నానో యూరియా వాడకం వలన మొక్కలకు తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు అందుతాయని తెలిపారు. ఇది పర్యావరణ పరిరక్షణకూ అనుకూలమని, కలుపు మందులతో కలిపి దీనిని పిచికారి చేయవచ్చని వివరించారు. నాగులవంచ గ్రామంలో పచ్చిరొట్ట పంటలను పరిశీలించిన ఆయన, వాటి లాభాల గురించి వివరించారు. పంటల్లో ఎరువుల యాజమాన్యంపై కూడా రైతులకు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్. మానస, విస్తరణ అధికారి కార్తీక్ కళ్యాణి, పలువురు రైతులు పాల్గొన్నారు.



## అధిక జనాభా గురించి అవగాహన

**మహా భద్రాచలం:** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మారుతి పారామెడికల్ కాలేజ్ నందు లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం అధ్యక్షురాలు కమల రాజశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ వి. జయభారతి పాల్గొని అధిక జనాభా వలన భూమి కి కలుగు భారం దాని వలన జరుగు నష్టాలు విద్యార్థులకి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు జివిస్ శంకర్రావు, యోగి సూర్యనారాయణ, గట్టు వెంకటాచారి, సిహెచ్ రామలింగం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు, పరిమి సోమశేఖర్ పాల్గొన్నారు.

## ప్రకృతిని పరిరక్షించు.. జీవాన్ని సంరక్షించు

ఖమ్మం సిటీ , మహా. పర్యావరణ పరిరక్షణకు భాగంగా ఖమ్మం నగరంలోని కవిరాజునగర్ నారాయణ పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హార్టికల్చర్ ఆఫీసర్ బెల్లం రాధిక, 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపూడి రమాదేవి – సతీష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివా సరావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, "ప్రకృతిని పరిరక్షించు – జీవాన్ని సంరక్షించు" అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. సమాజంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా డీజీఎమ్ రమణ రెడ్డి, ఏజీఎమ్ ఎస్.రామ్‌కీ, ఆర్ఐ క్రాంతి, కోఆర్డినేటర్లు ప్రవీణ్, వినోద్, నీలిమ, ప్రిన్సిపాల్ అమలోద్భవి, ఏఓ నాగేశ్వరరావు పాల్గొన్నారు.




## మూడు బంగారు పతకాలు సాధించిన గారపాటి సూర్య

**ఖమ్మం అర్బన్, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, మాజీ దిశా కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ (సూర్య) విద్యారంగంలో అరుదైన ఘనత సాధించారు. 2020 సంవత్సరానికి గాను కాకతీయ యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచిన సూర్య, ఇటీవల జరిగిన కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మూడు బంగారు పతకాలను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు హైదరాబాద్ లో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావును తన కార్యాలయంలో గారపాటి సూర్య మర్యాదపూర్వకంగా కలిశారు. సూర్య సాధించిన విజయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు గర్వకారణమని, చదువు ద్వారా యువత ఎంత ఉన్నత స్థాయికి చేరగలరో సూర్య సాధించిన విజయం మంచి ఉదాహరణ అని ప్రశంసించారు. గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి అని పేర్కొంటూ మూడు బంగారు పతకాలను నామ తన చేతుల మీదుగా మరోసారి సూర్య మెడలో వేసి, అభినందన పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చదువుతో పాటు సేవా దృక్పథం కలిగి ఉన్న యువకుడిగా సూర్యను అభివర్ణించారు.



# కరకట్ట మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

**మహా భద్రాచలం:** గోదావరి నదికి వరద పెద్ద ఎత్తున పెరుగుతున్న నేపథ్యంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు రంగారెడ్డి మాట్లాడుతూ. కొత్త కాలనీ, అశోక్ నగర్ కాలనీ, ఎటపాక గ్రామం



ప్రజలకి ప్రాణ ఆస్తి ,నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కరకట్టకు కట్టిన గోడలు కూలిపోయిన చోట్ల ,కృంగిపోయిన ,చోట్ల కట్ట మధ్యలో పగిలిన చోట్ల వెంటనే రిపేర్ చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు దాసరి సాయి ,మునిగేలా శివ ప్రశాంత్, భాస్కర్, బుర్ర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వన మహోత్సవం

**ఖమ్మం సిటీ, మహా:** పర్యావరణాన్ని పరిరక్షించాలని కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలని సందేశం ఇస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు శుక్రవారం వన మహోత్సవాన్ని బాధ్యతాయుతంగా, ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో , పాఠశాల మైదానంలో





ప్రధాన రహదారులకు ఇరువైపులా పాఠశాల విద్యార్థులు తమ చిట్టి చేతులతో పలు రకాల మొక్కలను నాటారు.తాము వివిధ రకాలుగా సేకరించిన మొక్కలను ప్రత్యేకంగా గుంతలు తీసి ఆ గుంతల్లో పూల మొక్కలు, పండ్ల మొక్కలు , ఆయుర్వేదం మొక్కలు , భవిష్యత్తులో నీడనిచ్చే మొక్కలను ఆనందోత్సవాలతో నాటారు.తొలుత పలు డివిజన్లో ,నగర పుర వీధులలో పాఠశాల చిన్నారులు వన మహోత్సవ అవగాహన ర్యాలీ ఉల్లాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి

**తిరుమలాయపాలెం,మహా:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తిరుమలాయపాలెం మండల మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ పత్రికా ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో శనివారం ఉదయం 9 గంటలకు మండల మహాసభ నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు దండి సురేష్, జిల్లా



కార్యవర్గ సమితి సభ్యులు దంతాల బాలరాజు, చీమ రామకృష్ణ, ఇంటూరి వెంకటేశ్వర్లు, చావా వెంకట్రావు, జిల్లా మండల ముఖ్య నాయకులు పాల్గొంటారని మండల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ వంశీ చంద్ రెడ్డిని కలిసిన నాయకులు తుమ్మలపల్లి రమేష్..

**తల్లాడ, జులై, 11, ( మహా ):** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ వంశీచంద్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ కలిశారు. శుక్రవారం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో పాటు రమేష్ ఆయనను కలిసి పలు విషయాలు చర్చించారు. జిల్లాకు తొలిసారిగా వచ్చిన ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో అన్ని స్థానాలు గెలిచే విధంగా కార్యకర్తలు సైనికుళ్ళ పని చేయాలని ఆయనను సూచించారు.



# సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరం

**ఖమ్మం, మహా:** సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శుక్రవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో ముందుగా పర్యటించి మున్సిపల్ సాధారణ నిధులు 39.25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 54వ డివిజన్ విడిఓస్ కాలనీలో ఏర్పాటు చేసిన సేంద్రీయ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రసాయనాలు, పురుగుల మందు వాడకుండా సహజ వనరులను ఉపయోగించి సాగు చేసిన ఆహారపు ధాన్యాలు, పప్పు దినుసులు, కల్తీలేని పండ్లు, కూరగాయలు వినియోగదారులకు తక్కువ ధరలకు ఒకేచోట అందుబాటులో ఉంచడం కోసం మన రాష్ట్రంలోనే మొదటిసారిగా ఖమ్మం జిల్లాలో సేంద్రియ మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పర్యావరణ సంరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన సేంద్రియ రైతు మార్కెట్ నందు ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధించామని, ఇక్కడ జూట్ కవర్లు, బట్ట సంచులు అమ్మడానికి మహిళా సమాఖ్య కొరకు ఒక స్టాల్ కేటాయించామని అన్నారు. రసాయనాలు, పురుగుల మందు



వాడకపోవడం వల్ల సాగు ఖర్చు చాలా తగ్గుతుందని, వాతావరణం, భూగర్భ జలాల కాలుష్యం నుంచి కాపాడుతామని, అందరికీ ఆరోగ్యకరమైన పోషకాలు కలిగిన ఆహారం అందుతుందని అన్నారు. మన పూర్వీకులు సేంద్రియ సాగు ఉత్పత్తి పంటలు తినడం వల్ల చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉన్నారని మంత్రి అన్నారు. వ్యవసాయ దిగుబడి పెంచాలని రసాయనాలు, ఎరువుల వాడకం పెరగడం వల్ల ఉత్పత్తి చేసే పంటలలో నాణ్యత తగ్గి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా ఎరువులు, రసాయనాలను తెలంగాణ వాడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, ఎరువుల వాడకం మనం చాలా తగ్గించాలని ఆ దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో సేంద్రీయ ఆహార పదార్థాలకు డిమాండ్ గణనీయంగా పెరిగిందని అన్నారు. ఎరువులు, రసాయనాలు వాడకుండా వ్యవసాయం చేసి ఉత్పత్తి చేసిన పంటలను నేరుగా మార్కెట్లో వినియోగదారులకు అమ్ముకోవడం ద్వారా రైతులకు అధిక లాభం లభిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు ఎకరానికి 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. అంతర పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందని, వాతావరణ మార్పులు, వరదల బాధ, కోతుల బాధ ఈ పంటకు ఉండదని అన్నారు.

## విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**మహా భద్రాచలం:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల బేస్ లెవెల్ విద్యా బలోపేతం కావడానికి హెచ్ ఎం,వార్డెన్,సబ్జెక్ట్ టీచర్లు సమన్వయంతో కృషి చేయాలని ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో




ఆయన సమావేశం నిర్వహించారు. జిపిఎస్ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలు మరియు వారిలో నైపుణ్యాలు పెంపొందించడానికి ఉద్దీపకం వర్క్ రూపొందించి చాలా వరకు ఫలితాలు సాధించామని, ఈసారి ప్రైమరీ లెవెల్ విద్యార్థులకు కూడా ఇంగ్లీష్ గణితంలో వారి సామర్థ్యాలు మెరుగుపడేలా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అలాగే పాఠశాలలకు సరఫరా చేసిన నోటుబుక్కులు టెస్ట్ బుక్కులు యూనిఫామ్ లు వెంటనే సరఫరా చేయాలని, నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఆదేశించారు. వర్షాకాలం విద్యార్థులు అంటువ్యాధులు భారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. త్రాగు నీరు విషయంలో ప్రతి పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆర్ఓ ప్లాంట్లు లేనిచోట వేడి చేసిన నీటిని మాత్రమే విద్యార్థులు తాగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఏ సీఎం ఒలు రాములు, రమేష్, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, రాధమ్మ మరియు వివిధ పాఠశాలల హెచ్ఎంలు, సీఆర్టీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించండి

**ఖమ్మం, మహా:** సదీర్ఘంగా పెండింగ్ లో ఉన్నఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఖమ్మం నగరంలోని పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి విన్నవించారు. కొత్తగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఖమ్మం సెగ్మెంట్లో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ సమస్యపై కలెక్టర్ కు మెమోరాండంను సమర్పించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల ,రఘునాధపాలేం మండలం వివెకంటాయపాలేం రెవెన్యూగ్రామాల పరిధిలో పలు సర్వే నెంబర్లో23.02 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు కేటాయించిందని దీనికి అప్పటి ప్రభుత్వ క్యాబినెట్ అమోద ముద్ర వేసిన తరువాత ప్రభుత్వం జీవో నూ కూడా జరిచేసిందని ఈ లోగా ఎన్నికల కోడ్ రావడంతో అప్పట్లో ఆ పక్రియ నిలిచిపోయిందని కలెక్టర్ కు వివరించారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం లేదని పలువురు జర్నలిస్టులు తమ అవేదనను కలెక్టర్ కు వివరించారు.హైద్రాబాద్ నగరంలోని జవహార్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి సంబంధించి సుప్రింకోర్టు తీర్పు ఇస్తే దానిని కూడా ఖమ్మం జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి అనువయించి ఒక సాకుగా చూపిస్తూ పెండింగ్ లో పెట్టి నాన్చుతున్నారని,ఇది సి ఎం హామి క్రింద జారీ అయిన జివో కనుక మరోసారి మా సమస్యను పరిష్కరించి ఖమ్మం



సెగ్మెంట్లో ని జర్నలిస్టులకు న్యాయం చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి క్రిషి చేస్తామని,ఫైల్ ను తెప్పించుకొని స్టడి చేస్తానని హామి ఇచ్చారు. న్యాయపరమైన అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఖమ్మం అసెంబ్లీ నియోకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యపై శుక్రవారం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో రాజ్యసభ సభ్యురాలురేణుకచౌదరి,ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి లను కూడా ఖమ్మం జర్నలిస్టులు కలిసి వినతిపత్రాలను అందజేశారు.కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందిస్తామనే హామి ఇచ్చారని,గత ప్రభుత్వం జారీచేసిన జి వోను ప్రస్తుత ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే ఈ సమస్యను పరిష్కరింపజేయాలని జర్నలిస్టులు రేణుకచౌదరికి,వంశీచంద్ రెడ్డి లకు విన్నవించారు దీనికి తీవ్రంగా స్పందించి ఇరువురు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్నింటిని ఒక్కొక్కటికి నెరవేర్చుకుంటూ వస్తున్నామని,జర్నలిస్టుల ఇళ్ళ సమస్యను కూడా త్వరగా పరిష్కారం అయ్యేందుకు శాయశక్తులా క్రిషి చేస్తామని హామి ఇచ్చారు. పై కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు,స్థంభాద్రి జర్నలిస్టుల హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు,టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి,సీనియర్ జర్నలిస్టు,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నల్లజాల వెంకట్రావ్ ,టియుడబ్ల్యుజె (ఐజెయు)నగర అధ్యక్ష కార్యదర్శులు మైసాపాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు,వివిధ సంఘాల నాయకులు జనార్దనాచారి,పసుపులేటి సత్యనారాయణ, కళ్యాణ్, హరీశ్ కొరికుప్పుల రాంబాబు, కళ్యాణ చక్రవర్తి,జగదీశ్,రవి,గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు

**ఖమ్మం, మహా:** దేశానికి న్యాయం, సమానత్వం అనే విలువలను బాటగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నదని మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని సంజీవరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ %-% ఇది స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కలనుమూలంగా సాకార పరచిన ఘట్టమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తీసుకున్న నిర్ణయం ఎంతో హర్షించదగినదని ఆమె పేర్కొన్నారు. "ఇది కేవలం ఒక నంబరు మాత్రమే కాదు.. బీసీ వర్గాల హక్కులకు ఇచ్చిన గౌరవ సూచిక. గతంలో రాహుల్ గాంధీ



మహిళల కోసం 33 శాతం రిజర్వేషన్ తీసుకురాగా, ఇప్పుడు ఆయన ప్రభావంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి," అని రేణుకా పేర్కొన్నారు. చేతి గుర్తు ప్రజల కోసం అభయహస్తంగా నిలుస్తోందని పేర్కొన్న ఆమె "ప్రతి ఒక్కరినీ ఆహ్వానించే, అన్ని వర్గాలను ముందుకు తీసుకెళ్లే శక్తి కాంగ్రెస్ లో ఉంది. బీసీలకు ఈ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల రాజకీయాల్లో తమ వంతు పాత్ర పోషించేందుకు పెద్ద అవకాశమే లభించింది," అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు గుప్పించిన రేణుకా చౌదరి "గంటకో మాట మాట్లాడే బీఆర్ఎస్ నేతలు, కాంగ్రెస్ తీసుకుంటున్న సమర్థవంతమైన నిర్ణయాల ముందు నిస్సహాయ స్థితిలో పడిపోయారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నంత కాలం కాంగ్రెస్ అధికారంలో ఉండదన్న వాళ్లే ఇప్పుడు తమ మౌనం బైటపెట్టలేని స్థితిలో ఉన్నారు," అని తీవ్రంగా ఎద్దేవా చేశారు. "కేసీఆర్ కుటుంబానికి సంబంధించి అల్లుడు, కొడుకు, బిడ్డల పాత్ర ఏంటి? ప్రజలకే తెలుసు. రాష్ట్రానికి న్యాయం చేయాలనేది మా లక్ష్యం," అని ఆమె వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని, అందుకే ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతించారని, రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారని ఆమె తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానకొండరాధ కిషోర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న గోదావరి

**మహా భద్రాచలం:** మహారాష్ట్రతో పాటు ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున వరదనీరు గోదావరిలో కలుస్తుండటంతో భద్రాద్రి వద్ద గోదావరి పెరుగుతుంది. శుక్రవారం ఉదయం 6 గంటలకు 33.30 అడుగులు ఉన్న గోదావరి, రాత్రి 9 గంటలకు 38.20 అడుగులకు పెరిగి ప్రవహిస్తుంది. భద్రాద్రి పుణ్యక్షేత్రంలో భక్తులు పవిత్ర స్నానం ఆచరించే స్నానగట్టాలు గోదావరి నీటిలో మునిగిపోయాయి. కాగా 7,27,703 క్యూసెక్కుల వరదనీరు దిగువకు తరలివెల్లినట్లు అధికారులు పేర్కొన్నారు. శనివారం ఉదయానికి గోదావరి మరింత పెరిగే మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులకు చేరుకునే అవకాశం ఉందని, గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్త%శీ%గా ఉండాలని అధికారులు పేర్కొన్నారు.



# విశ్వనాధపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణి

**కారేపల్లి, మహా :** వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సిపార్స్‌తో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్‌ను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బాధితురాలికి పంపిణి చేశారు. విశ్వనాధపల్లికి చెందిన తాతా కృష్ణవేణి అనారోగ్యంకు గురైన ఆసుపత్రిలో చేరింది. ఆసుపత్రి బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు వైరా ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకుంది. దీంతో ఎమ్మెల్యే సిపార్స్‌తో అమెకు సీఎంఆర్ఎఫ్ మంజూరైంది. ఆ చెక్‌ను బాధితురాలికి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోటకూరి రాంబాబు, దమ్మాలపాటి రాంబాబు, పురం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు

**కారేపల్లి, మహా :** సింగరేణి మండల రేషన్ డీలర్లు శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ అనంతుల రమేష్ ను కలిశారు. ఆయనకు స్వీటు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో రేషన్ పరిస్థితిని తహసీల్దార్‌కు వివరించారు. పేదలకు రేషన్ సక్రమంగా అందించటంలో ఎలాంటి జాప్యం లేకుండా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలని డీలర్లను తహసీల్దార్ కోరారు. ఈకార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దారావత్ భద్రునాయక్, నాయకులు షేక్ అబ్దుల్‌మతీన్, గుగులోత్ మంగ్యానాయక్, వాంకుడోత్ దళ్‌సింగ్, బండల జానయ్య, నారాయణసింగ్, అజ్మీర మంగీలాల్ తదితరులు పాల్గన్నారు.

# ఎమ్మెల్యే మట్టా రాగమయి కృషితో డబల్ బెడ్ రూమ్ ఇల్లుకు మౌలిక వసతులు పూర్తి

**తల్లాడ, జులై, 11, (మహా):** సత్తుపల్లి నియోజకవర్గంలోని రేజర్ల, యతాలకుంట, పినపాక గ్రామాల్లో నిర్మాణం పూర్తి కానీ డబల్ బెడ్ రూమ్ ఇల్లును సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి కృషి తో ప్రత్యేక శ్రద్దతో మౌలిక వసతులు రోడ్లు, కరెంటు, డ్రైనేజి, మంచి నీటి సదుపాయాలు అన్ని పూర్తి చేశారు. గతంలో గ్రామ సభలు ద్వారా లబ్ధిదారులను ఎంపిక జరిగిన సందర్భంగా ఆ లబ్ధిదారులకు ఇల్లు నెంబర్ వారీగా ఆయా లబ్ధిదారులకు కేటాయించాలి అని ఖమ్మం జిల్లా కలెక్టర్ తెలియజేసిన. డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, పేద వాడికి ఇల్లు అందించాలి అని గతంలో పూర్తి కానీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు మౌలిక వసతులు అధికారులు ద్వారా మాట్లాడి వారి ప్రత్యేక కృషి తో నిరుపేద లకు అందిస్తున్నందుకు లబ్ధిదారుల కుటుంబాల్లో ఎంతో సంతోషం. ఇది కేవలాం రాగమయి కృషి అని వారు ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో గెలవటం ప్రజలు కష్టాలు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించటం మా అదృష్టం అని లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమములోకల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ, తల్లాడ ఆర్ ఐ భాస్కరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ముదిగొండ పిహెచ్సిలో జనాభా దినోత్సవం

**ముదిగొండ జూలై 11 మహా:** మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్సి)లో ప్రపంచ జనాభా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ,ఆరోగ్య సంరక్షణ,లింగ సమానత్వం పేదరికం,మానవ హక్కు లాంటి ప్రధాన అంశాలపై అవగాహన కల్పించారు.ప్రపంచ జనాభా ఆరోగ్యానికి సంబంధించిన విషయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.మనసు,శరీరం సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావటనికి సరైన సమయం సానుకూలంగా ఉంటుందన్నారు.